NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక   మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు   ఆదివారం 20-10-2024   05



## సీజనల్ డిసీజెస్ పట్ల అవగాహన



పెద్ద దోర్నాల నీలగిరి వార్త, అక్టోబర్ 19.

పెద్ద దోర్నాల మండలం పి హెచ్ సి.చింతల పరిధిలోని సుందరయ్య కాలనీలో సీజనల్ డిసీజెస్ పట్ల అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. సి హెచ్ ఓ. మంత్రుల నాయక్, సబ్ యూనిట్ ఆఫీసర్ సబ్. రమేష్ బాబు,మలేరియా సూపర్వైజర్ కందుల. ఇశ్రాయేలు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు కాచి చల్లార్చి వడబోసిన నీటిని త్రాగాలి అని అన్నారు.మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోదకాలు, మెదడువాపు,వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. సీజనల్ డిసీజెస్ సంబంధించి కర పత్రాలు విడుదల చేశామన్నారు. పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించా అన్నారు. మలేరియా సూపర్వైజర్ సత్యనారాయణ రెడ్డి,ఏ.ఎన్.ఎం. నాగలక్ష్మి,ఆశలు పి. రానెమ్మ,వై.రాణి,నాగమ్మ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షల రూపాయలతో నల్లకుంట గ్రామంలో సిసి రోడ్డుకు భూమి పూజ





పెద్ద దోర్నాల నీలగిరి వార్త, అక్టోబర్ 19.

పెద్ద దోర్నాల మండలం నల్ల గుంట గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డుకు మండల కన్వీనర్. ఏరువ. మల్లికార్జున్రెడ్డి, బట్టు. సుధాకర్ రెడ్డి లు శనివారము భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఎరువ. మల్లికార్జున్ రెడ్డి,టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పించామని అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాల అభివృద్ధి కుంటూ పడింది అన్నారు. సమస్యలను పరిష్కరించకుండా, అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. రాజకీయాలకు అధికంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు.గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వము ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోఅధికారులు,టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు (చంటి,), షేక్. మంజు,శేఖర్, చిన్న రామకృష్ణయ్య, ఎస్.కె. వలి, కార్యకర్తలు, ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తుమల్ల అశోక రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త, అక్టోబర్ 19.

మండల కేంద్రమైన పెదదోర్నాలోని బొగ్గరపు సత్యమమ్మ కళ్యాణ మండపంలో జరిగిన బొచ్చు విజయభాస్కర్ రెడ్డి కుమార్తె అనంత షణ్ముఖ రాజ్యలక్ష్మి వివాహ మహోత్సవం ఇందుకు శనివారం విచ్చేసిన సందర్భంగా, పెద్ద దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి,టి ఎన్ టి యు సిప్రధాన కార్యదర్శి బట్టు.సుధాకర్ రెడ్డిలు మర్యాదపూర్వకముగా కలిసి, శాలువలతో, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బొచ్చు విజయభాస్కర్ రెడ్డి, జి తాతిరెడ్డి, వలి, టిడిపి నాయకులు కార్యకర్తలు పెళ్లి బంధువులుతదితరులు పాల్గొన్నారు.

## చిలక చర్ల, ఎర్ర కురువ చెంచుగూడెం గిరిజనులకు తార్బాలిన్ పట్టలు పంపించేయాలి.

పెద్ద దోర్నాల నీలగిరి వార్త, అక్టోబర్ 19.



పెద్ద దోర్నాల మండలంలో ఉన్న చిలక చర్ల, ఎర్ర కురవ చెంచుగూడెంల గిరి జనులకు తార్బాలిన్ పట్టలను పంపిణీ చేయాలని అల్లూరి సీతారామరాజు ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు ధ్వంసం వెంకటేశం ఒక ప్రకటనలో శనివారం తెలిపారు: ఇటీవల కురిసిన తుఫాను వర్షానికి చెంచులు నివసిస్తున్న పూరి గుడిసెలు వర్షానికి తడిసి కారడంతో ఇంట్లో ఉన్న నిత్యవసర వస్తువులన్నీ తడిసి పోతున్నాయని చెంచులు వెంకటేశం ముందు వాపోయారని వెంకటేశం తెలిపారు. పెద్ద శ్యామ, లాంటి చెంచు గూడెంలలో పూరి గుడిసెల్లో కొంతమంది చెంచులు నివసిస్తున్నారు కావున ప్రభుత్వ అధికారులు, శ్రీశైలం ఐటీడీఏ పి ఓ, ఉన్నత అధికారులు స్పందించి, వెంటనే చెంచు గిరిజనులకు తార్బాలిన్ పట్టాలను మంజూరు చేయాలని అధికారులను అల్లూరి సీతారామరాజు ఆదివాసి చెంచు గిరిజన సంఘ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధ్వంసం వెంకటేశం ఒక ప్రకటనలో కోరారు.

# ప్రజల దృష్టిని మళ్లించడానికే హైడ్రా డ్రామా..

- మూసీ ప్రక్షాలన పై అఖిల పక్షం పిలవాలి
- నిమ్జ్ భూ నిర్వాసితుల పక్షాన సీపీఎం పోరాటం
- హామీలను అమలు చేయని ప్రభుత్వం
- రాబోయే కాలంలో సమరశీల పోరాటాలు
- కదం తొక్కిన కామ్రేడ్స్
- సీపీఎం జిల్లా మహాసభలు ప్రారంభం
- భారీ ర్యాలీ...బహిరంగ సభ
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు









జహీరాబాద్ నీలగిరి వార్త 19:

పరిష్కారానికి నోచని సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని దారి మళ్లించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరిట డ్రామా మొదలు పెట్టిందని, అఖిల పక్షం పిలిచి చర్చించిన తర్వాతే మూసీ ప్రక్షాళన చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, చుక్క రాములు అన్నారు. శనివారం జహీరాబాద్ పట్టణం లోని శెట్కార్ పంక్షన్ హాల్ (ప్రకాష్నగర్ )లో సీపీఎం జిల్లా 3 వ మహా సభలు ప్రారంభమయ్యాయి. ఈ సందరంగా నిర్వహించిన సభకు ముఖ్య అతిధులు గా హాజరైన వీరయ్య మాట్లాడు తూ పోటీ పరీక్షలు రాయాల్సిన మేధావులు, చదుకోవాల్సిన గురుకుల విద్యార్థులు ప్రభుత్వం అనుసరించే విధానాల వల్ల రోడ్డు మీదికొచ్చి ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు బంధు, భరోసా రాక, రుణమాఫి అందరికీ కాకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తి తో ఉన్నారని తెలిపారు. రాష్ట్రం లో లక్ష పేద కుటుంబాలు ఇళ్లు లేక గుడిసెలేసుకొని పోరాడుతుంటే ప్రభుత్వం కేసులు పెట్టి జైల్లో పెదుతున్న పరిస్థితి ఉందన్నారు. 17 ఏళ్లుగా కార్మికులకు కనీస వేతనాలు పెరగపోవడంతో దుర్భరమైన జీవితాలు గడపాల్సి వస్తుందని పేర్కొన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో వేలాది ఎకరాల సాగు భూముల్ని రైతుల నుంచి లాక్కొని కంపెనీలకు కట్ట బెడితే నిర్వాసితుల కు అండగా సీపీఎం నికరంగా పోరాడిందని తెలిపారు. పునరావాసం కల్పించే వరకు రైతుల భూముల్లోకి ఎవ్వర్నీ రానిచ్చేది లేదన్నారు. మంజీరా నది పక్కనే ఉన్నా సంగారెడ్డి జిల్లా రైతాంగానికి సాగునీరు అంద ట్లేదన్నారు. గత ప్రభుత్వం రైతుల భూములు గుంజుకున్నదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. రాబోయే కాలంలో ప్రజల సమస్య పరిష్కారం కోసం సీపీఎం మరింత సమర శీలంగా పోరాడు తుందన్నారు.

**పీడిత ప్రజల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే :చుక్క రాములు**

పిడిత ప్రజలు ఎదురుకొంటున్న సమస్య లని పరిష్కరించాలని ఎర్ర జెండా మాత్రమే పోరాడుతుందన్నారు. భూ నిర్వాసితులు, రైతులు, మహిళలు, కూలిలు, కార్మికులు కష్ట పడి సంపదను సృష్టిస్తుంటే వారి కుటుంబాలు ఒక్క పూట బువ్వకు నోచు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు సంపన్నులు మాత్రం శ్రమ దోపిడీకి పాల్పడుతూ వనరుల్ని లూటి చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. జహీరాబాద్, సంగారెడ్డి ప్రాంతంలో కార్మికులకు కనీస వేతనాలు సాధించిన ఘనత ఎర్ర జెండాకే దక్కిందని అన్నారు.

**నిమ్జ్ నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి : రామచంద్రం**

నిమ్జ్ భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించే వరకు సీపీఎం పేదల పక్షాన పోరాడుతుందని అన్నారు. సీపీఎం పోరాటాలు వల్లనే రైతులు, పేదలకు న్యాయం చేకూరిందని తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా సీపీఎం అండగా ఉండి పోరాడుతుందని అన్నారు.

**భారీ ర్యాలీ... కదం తొక్కినకామ్రేడ్స్**

సీపీఎం జిల్లా మహాసభ లు శనివారం ఘనంగా ప్రారంభమాయ్యాయి. ఈ సందర్భంగా గంజి నుంచి శెట్కార్ పంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎర్ర చొక్కాలు ధరించి, ఎర్ర జెండాలు చేత బూని వేలాది మంది సీపీఎం శ్రేణులు కదం తొక్కారు. పీ ఎన్ ఎం కళా కారులు డప్పుల ధర్వులతో ఆడి పాడారు. ప్రదర్శనకు సీపీఎం రాష్ట్ర నాయకులు వీరయ్య, చుక్క రాములు, జె మల్లికార్జున్, ఆముదల మల్లారెడ్డి, ఏ. మల్లేశం, సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు, కార్య దర్శి వర్గ సభ్యులు బి. మల్లేశం, కె. రాజయ్య, రామచంద్రం, ఎ. మాణిక్యం, జి. సాయిలు, జిల్లా నాయకులు మహిపాల్, నర్సయ్య, రాజిరెడ్డి, చంద్రన్న, సంగన్న, వీరయ్య గౌడ్ తదితరులున్నారు.

# భక్తిశ్రద్ధలతో మృత్యుంజయ యజ్ఞం...

- యజ్ఞానికి పోటెత్తిన భక్తులు
- విశ్వశాంతికి మహాయాగం: పీఠాధిపతులు
- వేదమంత్రాలతో ప్రతిధ్వనించిన ఆలయం
- పూజలకు హాజరైన అడిషనల్ ఎస్పి





జహీరాబాద్ నీలగిరి వార్త 19:

దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని విశ్వశాంతి ధర్మ రక్షణ కోసం మృత్యుంజయ మంత్ర సహస్ర యజ్ఞం ప్రతినెల పౌర్ణమి మరుసటి రోజున యజ్ఞం నిర్వహిస్తున్నట్లు బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి, సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్, పేర్కొన్నారు. శనివారం ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం యజ్ఞశాలలో మహా మృత్యుంజయ మహా యజ్ఞాన్ని వైదిక మంత్రాలతో శా స్త్రోక్తంగా ప్రారంభమైంది. ఆశ్రమ పీఠాధిపతులు యజ్ఞ వాటికలో వేదోక్తంగా క్రతువును ప్రారంభించారు. గురుపూజతో ప్రారంభమై గణపతి పూజ, పుణ్యాహవచనం, రుత్విక్ వరణం, మంటపారాధన, ఆవాహిత దేవతపూజ, 2 గంటలకు పూర్ణాహుతి, మహా మంగళహారతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొన సాగాయి. మహా మృత్యుంజయ మంత్రంతో బర్దిపూర్ పరిసర ప్రాంతాలు భక్తిపారవశ్యంతో ఉప్పొంగింది. మృత్యుంజయ యాగానికి సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పి సంజీవరావు, జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి నెల పౌర్ణమి మరుసటి రోజు యజ్ఞం నిర్వహిస్తున్నట్లు నిర్వాహ కులు పేర్కొన్నారు. యజ్ఞ ప్రభావం సుమారు 100 కిలోమీటర్ల మేరకు ఉంటుందని కలుషితమైన వాతా వరణాన్ని సైతం యజ్ఞ ప్రభావంతో పరిశుభ్రపరుస్తుం దని నిర్వాహకులు పేర్కొన్నారు. విశిష్ట అతిథులుగా కొండాపూర్ సంగ్రామ్ మహారాజ్, వీరేశ్వర శివాచార్య, విశ్వా నందగిరి మహారాజ్ విశ్వమాను ధర్మ ప్రచార సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఝరాసంగం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మణిపురం గోల్డ్ లోన్‌లో దారుణం

**మూడు కిలోల బంగారంతో పరారైన బ్రాంచ్ మేనేజర్. విశాల్**

**బంగారం విలువ రెండు కోట్ల 50 లక్షల అంచనా**

**కస్టమర్లకు తెలియడంతో బ్రాంచిలో నిండిపోయారు**







నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మనిషి అవసరానికి బంగారం తాకట్టు పెట్టి వచ్చిన డబ్బుతో అవసరాలు తీర్చుకొని మరల తాకట్టును విడిపించుకుని జీవనం కొనసాగించవచ్చు అనే నేపథ్యంలో ప్రజలు మణపురం బంగారంపై రుణం ఇస్తున్నారని తాకట్టు పెడితే ఆ సిబ్బంది దొంగలు అయితే ఎలా ఉంటదో నిదర్శనం వికారాబాద్ జిల్లా అని లబ్దిదారులు ఆరోపించారు. మణపురంలో తాకట్టు పెట్టిన లబ్ధిదారులు తెలిపిన వివరాల ప్రకారం...వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆలంపల్లి శాఖకు చెందిన మణపురం గోల్డ్ లోన్ లో అనేక మంది తమ అవసరాల కోసం బంగారం తాకట్టు పెడితే మేనేజర్ ఎత్తుకుపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఇంటి దొంగకే తాళం చేతుల అప్పగించినట్లు యాజమాన్యం ఒకే వ్యక్తికి బాధ్యతలు అప్పగించడం ద్వారా ఈ సంఘటన జరిగిందన్నారు. మేనేజర్ ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి ఇలాంటి దొంగతనాలకు పాల్పడితే అప్పులు చేసి చెమట కష్టముతో బంగారము కొనుగోలు చేసిన సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు...? సుమారు మూడు కిలోల బంగారాన్ని అపహరించిన ఈ మేనేజర్ ఒక్కడే చేశాడా...? ఆ సిబ్బందిలో ఇంకెవరిదైనా పాత్ర ఉందా...? అని అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి అన్నారు. తులము కాదు రెండు తులాలు కాదు ఏకంగా సుమారు 3 కిలోల బంగారాన్ని ఆఫీసు నుంచి బయటికి తీసుకు వెళుతుంటే ఎవరు గమనించకపోవడం అనేక ప్రశ్నలకు దారితీస్తుందన్నారు. ఆ సమయంలో సెక్యూరిటీ గార్డ్ లేడా...? ఉన్న సిబ్బందిని తనిఖీ చేయలేకపోవడం...? ఇదంతా పకడ్బందీగా జరిగిందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని తెలిపారు. సుమారు రెండున్నర కోట్ల రూపాయల విలువ కలిగిన బంగారాన్ని అపహరించిన స్థానిక సిబ్బంది గమనించకపోవడం విడ్డూరం అన్నారు. ఎంతమంది బంగారం అపహరించాడు సిబ్బంది మాత్రం బయలు పరచడం లేదని తెలిపారు. కూలి పనిచేసి కష్టపడిన ప్రతి రూపాయి కూడా పెట్టి బంగారం కొనుగోలు చేసి తాకట్టు పెడితే ఈ విధమైన చోరీ జరగడం పేదవారికి తీరని లోటుగా ఏర్పడిందన్నారు.

బంగారం చోరీకి గురైన వాళ్ళ పరిస్థితి ఏంటి...? తాకట్టు పెట్టిన బంగారంలో ఎవరిదైతే చివరికి గురయిందో వారి పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వ్యక్తి తులం బంగారం తాకట్టు పెట్టి 40 వేల రూపాయలు మాత్రమే తీసుకోవడం జరిగింది. ఆ వ్యక్తికి ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. రుణం తీసుకున్న దాన్ని మాఫీ చేస్తారా, తులం బంగారం డబ్బులు ఇస్తారా, బంగారమే ఆభరణాలుగా ఇస్తారా అనే ప్రశ్నలు ప్రశ్నార్థకంగా మిగిలాయన్నారు. అక్కడ ఉన్న సిబ్బందిని ఎన్నిసార్లు ఎన్ని రకాలుగా ప్రశ్నించిన పై అధికారులు ఆదేశాల అనుగుణంగానే జరుగుతుందని తెలిపారని తెలిపారు. బంగారం చోరికి యత్నించిన మేనేజర్ విశాల్ అని పేరు తెలపడం జరిగిందన్నారు. ఇతడు కర్ణాటక వాసి అని చెప్తున్నారు. అసలు వాస్తవాలు ఏమింది అనేది మణపురం బ్రాంచ్ అధికారులు మాత్రమే తెలిపే సమాధానం కోసం ఎదురు చూస్తున్నామని అన్నారు. ఇందులో ఒక్కొక్క వ్యక్తి 12 తులాలు 18 తులాలు ఈ రకంగా నమ్మకముతో తాకట్టు పెడితే ఇలాంటి సంఘటనలు జరగటం దురదృష్టకరమన్నారు. విషయం తెలుసుకున్న బాధితులు ఒక్కొక్కరుగా మణప్పురం ఆలంపల్లి కార్యాలయానికి వచ్చి వారి బంగారం ఉందో లేదో చెప్పండి అని లబోదిబోమని అడిగామని తెలిపారు. ఇంతకు బంగారం కోల్పోయిన బాధితులకు ఎలాంటి న్యాయం చేస్తారో మణపురం యాజమాన్యం తెలపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం.. ప్రతి నెలా నిత్యావసర సరుకుల పంపిణీ

- అండగా నిలుస్తున్న ఎండిఆర్ ఫౌండేషన్
- మాదిరి దేవేందర్ రాజు దాతృత్వాన్ని కొనియాడుతున్న స్థానికులు



నీలగిరి పటాన్చెరు

ఎండిఆర్ ఫౌండేషన్ నిరుపేదలకు అండగా నిలుస్తోంది. నెలకు సరిపోయేలా ప్రతి నెలా పేద వారికి నిత్యావసరం సరుకులు అందిస్తోంది. ఫౌండేషన్ ఛైర్మన్ మాదిరి దేవేందర్ రాజు ఈ నెల నిత్యావసర సరుకుల కిట్ ను పేదలకు అందించారు. పూట గడవడానికి ఇబ్బంది పడే అభాగ్యులకు అండగా ఉండేలా ఈ కార్యక్రమం కొనసాగిస్తామని ఆయన వివరించారు. పటాన్ చెరు పట్టణంలోని పేదలకు ప్రతి నెలా సరుకులు అందిస్తుండటంతో వారంతా దేవేందర్ రాజు గారి దాతృత్వాన్ని స్థానికులు కొనియాడుతున్నారు. ఎండిఆర్ ఫౌండేషన్ అభాగ్యులకు పేదలకు వృద్ధులకు వితంతువులకు నిరంతరం సేవ చేస్తూనే అని దేవేందర్ రాజుగారు అన్నారు.

# రాజీవ్ సద్భావన యాత్రలో మాజీ మంత్రి గీతారెడ్డిని సత్కరించిన ఎస్సీ సెల్ కన్వీనర్ రాచయ్య



జహీరాబాద్ నీలగిరి వార్త 19:

శనివారం నాడు హైదరాబాద్ మహానగరంలో జరిగిన రాజీవ్ గాంధీ సద్భావన యాత్రను పురస్కరించుకుని పాల్గొన్న మాజీ మంత్రి డా జెట్టి గీతారెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బ్యాగారి రాచయ్య బృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువకప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ మంత్రి యోగ క్షేమలు అడిగి తెలుసుకోన్నారు. తిరిగి గీతారెడ్డి వారి యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకుని కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బ్యాగారి రాచయ్య మాట్లాడుతూ నిరుపేదలు, బడుగు బలహీన వర్గాలకు, మైనారిటీలు, బీసీలకు అండగా అండగా నిలిచి అభివృద్ధి పథంలో నడిపే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రాష్ట్రంలో అన్ని వర్గాల వారి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరి సహకారంతో ముందడుగు వేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ బిలాల్ పూర్ సయ్యద్ రియాజ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు అష్రాఫ్ అలీ, గొట్టిగర్ పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్, బి నర్సింలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు లెక్కచేయకుండా కరోనా సమయంలో రైస్ ఇండస్ట్రీని నడిపిన ఘనత కార్మికులదే

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి**



నీలగిరి వార్త, హుజూర్ నగర్

నిరంతరం రైస్ మిల్లులలో శ్రమించే శ్రమ జీవులైన రైస్ మిల్ డ్రైవర్స్ వేతన అలవెన్సులు పెంచాలని,కరోనా సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అన్ని పరిశ్రమలు మూసివేసినా రైస్ ఇండస్ట్రీని నడిపిన చరిత్ర కార్మికులదని టి యన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి గుర్తు చేశారు. శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు కి రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ 16 డిమాండ్స్‌తో కూడిన కోరికల పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ త్వరలో మిల్లర్స్ కార్మికులతో జాయింట్ చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా ఉండి పంటలకు ఢోకా లేదని,పరిశ్రమకు తిరుగు ఉండదని కార్మికుల న్యాయమైన కోరికలను తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ (టి ఎన్ టి యు సి అనుబంధ సంఘం) యూనియన్ అధ్యక్షుడు గుండేబోయిన వెంకన్న, కార్యదర్శి కంకణాల రామయ్య, కోశాధికారి గుంటి రాంబాబు,శాసనాల శ్రీను,జోగి వెంకన్న, పి.వెంకటేశ్వర్లు, బ్రహ్మ,బాలకృష్ణ, శీలం రమేష్, అంజయ్య,వీరబాబు, సతీష్, సైదులు, నాగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ అధికారుల నిర్లక్షంపై బిఆర్ఎస్ పట్టణ నాయకులు నిరసన

**సమీకృత సముదాయ భవన మడిగెలను వ్యాపారస్తులకు (లబ్ధిదారులకు) వెంటనే అందజేయాలని మున్సిపల్ అధికారికి (మేనేజర్) వినతి పత్రం అందజేత**





జహీరాబాద్ నీలగిరి వార్త 19:

గత బి అర్ ఎస్ ప్రభుత్వం లో జహీరాబాద్ పట్టణంలో 11 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో నిర్మించిన సమీకృత సముదాయ భవనాన్ని అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు 27-12-2022 నాడు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ భవనం లో మొత్తం 67 దుకాణాలను ఉన్నాయి. లక్షల రూపాలను డిపాజిట్ లు తీసుకొని (08-02-2023) నాడు 53 దుకాణాలను వేలం ద్వారా వ్యాపారస్తులకు కేటాయించడం జరిగింది. ఇటీవల 23.02.2024 నాడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పురపాలక సమీక్షా సమావేశం లో గుత్తేదారు నుండి కలెక్టర్ సమక్షంలో దుకాణాల తాళాలను మున్సిపల్ కమిషనర్ కి తాళం చేవ్విలు అందజేశారు. 8 నెలలు గడుస్తున్నా మున్సిపల్ అధికారులు ఇప్పడి వరకు దుకాణాలను వినియోగంలోకి తీసుక రాలేదు. దీని వల్ల లబ్ధిదారులకు కాకుండా మున్సిపల్ ఆదాయానికి కూడా దాదాపు నెలకు 6 లక్షల రూపాయలు గండి పడుతుందని బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు. సాక్షాత్తు మంత్రి ఆదేశాలు ఇచ్చిన భేకతరు చేయడం సరికాదని వారం రోజుల వ్యవధి లో దుకాణాలు కేటాయించిన వ్యాపారస్తులకు దుకాణాలను అప్పుజెప్పిన యెడల వ్యాపారస్తులకు, ప్రజలకు మద్దతుగా బి ఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉద్యమకారులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిమ్ ,మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మహిళా పట్టణ అధ్యక్షురాలు మంజుల, మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, కలీమ్, సత్యం ముదిరాజ్ , శివప్ప, ఇబ్రహీం, శ్రీకాంత్ కనుకుంట్ల, దీపక్ అప్పీ, ఫాహీం, రాజు, సమి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ మెన్ అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

**నవాబుపేట్ ఎంపీడీవో అనురాధ**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్

వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండలం కేంద్రంలో శని వారం మిషన్ భగీరథ వాటర్ మెన్‌లకు అవగాహన సదస్సును రైతు వేదికలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిషన్ భగీరథ నీటి విషయమై నాలుగు రోజులు వాటర్ మెన్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల వాటర్ మెన్ లకు ఈ నాలుగు రోజుల వ్యవధిలో నాలుగు రకాల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో శ్రద్ధగా విని సమర్థవంతంగా గ్రామాలలో, పని విధానంలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో , ఎంపీఓ విజయ్ కుమార్, డి ఈలు రత్న ప్రసాద్, సువర్చల, ఏఈ సత్తయ్య , మండల పరిధిలోని ఆయా గ్రామాల వాటర్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏక్మామిడి గ్రామంలో పశువులు డాక్టర్ ఎప్పుడు వస్తాడో ఎప్పుడు వెళ్తాడో ఎవరికీ తెలియదు

- ఉదయం 11 గంటలకే మూతపడిన పశువుల ఆసుపత్రి
- డాక్టర్ లేడు...అటెండర్ లేడు
- ఊరు బయట ఉండటంతో ఇష్టానుసారమైన విధులు
- మండల అధికారులు స్పందించి వెంటనే పశువుల ఆసుపత్రిని మెయిన్ రోడ్డుకు తీసుకురావాలి





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్

పశువుల ఆసుపత్రిలు మెయిన్ రోడ్డుకు కాకుండా ఊరు బయట ఎవరికి కనిపించని స్థితిలో ఉండటంవల్ల ఇష్టానుసారమైన విధులు నిర్వహిస్తున్నారని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని ఎక్ మామిడి గ్రామంలో ఉదయం 11 గంటలకే ఆసుపత్రిని మూసి వేయడం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ఎక్ మామిడి గ్రామంలో పశువుల ఆసుపత్రి ఊరు బయట ఉండటం ద్వారా వారి ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఆస్పత్రి మూతపడకుండా వైద్యుడు, అటెండర్ వీరులో ఎవరైనా ఉండాలి కానీ ఎవరూ లేకుండా ఆసుపత్రికి తాళం వేయడం ఎంతవరకు సమంజసం అధికారులే ఆలోచించాలన్నారు. పశువుల ఆసుపత్రిలో ఒక గదికి తాళం లేక నిరుపయోగంగా ఉంచడం సరి అయింది కాదని ఆరోపించారు. ఆ గదికి ఉన్న డోర్ కూడా సరైన విధంగా లేకపోవడంతో అపరిశుభ్రత ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తెరిచి ఉండవలసిన పశు వైద్యశాల సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపో వడం వల్ల ఇష్టాను సారంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువుల ఆసు పత్రి లో మధ్యా హ్నం వరకు పశువుల వైద్యులు అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవా లని గ్రామస్తులు కోరారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన కస్టమ్స్ డిఎస్పి

**అందరూ ఐక్యమత్యంగా ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుంది**

**హరిదాస్ పల్లి పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవేందర్ యాదవ్**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని హరిదాస్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కస్టమ్స్ డిఎస్పి గంగాధర్ విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. శనివారం కస్టమ్స్ డిఎస్పి గంగాధర్ హరిదాస్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, హరిదాస్ పల్లి గ్రామంలోని సుమారు10 మంది యువకులకు ఉపాధి కల్పిస్తానని అన్నారు. పాఠశాల విద్యార్థులు పిక్నిక్ హరివిల్లు రిసార్ట్ కు వచ్చి ఆడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవేందర్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరూ ఐక్యమత్యంతో ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధిలో తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలియజేశారు. గ్రామస్తులం దరూ కలిసి విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన కస్టం డీఎస్పీ గంగాధర్‌కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, గ్రామస్తులు పెద్ద ఎంకప్ప, పత్తి కాశయ్య, అంజయ్య, విజేందర్, గౌస్, రవి, బాలయ్య, శ్రీనివాస్, రాజు, వీరేశం, అనిల్, అంజయ్య, శ్రీశైలం, అనంతయ్య, విజయ్, రాములు, ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ దేవాలయం ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు చేపట్టాలి

**నిందితుడి దిష్టిబొమ్మ దగ్ధం**



దేవరకొండ నీలగిరి వార్త

హైదరాబాదులో ముత్యాలమ్మ దేవాలయం ధ్వంసం చేసిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద నిందితుడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఓబీసీ రాష్ట్ర నాయకుడు నేతాల వెంకటేశ్ యాదవ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పులిజాల ఆదిత్య, బీజేవైఎం జిల్లా కార్యదర్శి గణేష్ గౌడ్‌లు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదని తెలిపారు. హిందూ దేవాలయాలపై అరాచకాలు పెరిగిపోతున్నాయని ఇప్పటికే గతంలో రెండుసార్లు దేవాలయం ధ్వంసం చేసినప్పటికీ ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదని బహిరంగంగా ధ్వంసం చేసిన వారిపై చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత రామాలయం యూత్, శివాజీ నగర్ యూత్ ,ముత్యాలమ్మ బజార్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుడకుడలో ఐకెపి కేంద్రం ప్రారంభించిన వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

రైతులు తమ గ్రామంలోని ఐకెపి కేంద్రాల వద్ద ధాన్యం విక్రయించి, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర పొందాలని ఒకటవ వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ అన్నారు. శనివారం నాడు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ నందు ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకెపి ని వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుడకుడ ప్రజలు తమ వార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకుని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భానోతు సైదులు, రంగయ్య, పిండిగ వెంకన్న, భానోతు నాగరాజు, దివ్య, రేణుక, సువర్ణ, రోజా, సునీత తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలి



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

రైతులు ఐకెపి కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకుని వచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు బీబీ గూడెం కౌన్సిలర్ ధరావత్ రవి నాయక్ అన్నారు. శనివారం నాడు బిబి గూడెం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్పి లు ఉమారాణి, నిర్మల, సరిత, బీబీ, ధరావత్ శాంతి తదితరులు పాల్గొన్నారు.




నీలగిరి వార్త,

ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్న మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు చెప్పిన క్రిస్టియన్ నాయకులు కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ నీలకంఠం క్రిస్టియన్ నాయకులు జాన్ భాస్కర్ రత్నయ్య సంగని పోచయ్య. మర్లు సాయిబాబు. మర్లు సాయిలు. కుసులకంటి సాయిలు. తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సరిత ప్రవీణ శిష్యుల నృత్యార్చన




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. శోభారాజు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం యాప్రాల్ నుండి శ్రీ నూపుర డాన్స్ అకాడమీ గురువు సరిత ప్రవీణ , వారి శిష్యులు "మీనాక్షి ప్రవీణ్, శ్యామశ్రీ, జి. యశస్విని, నాగ వైష్ణవి, సంగీత, ప్రగతి, శ్రీక, వై. యశస్విని, శ్రీ మహేశ్వరి, శ్రీ లక్ష్మి, శనయ, ధన్య, పూర్వి, శ్రీనిక, సంగీని, అనన్య శ్రీ సంయుక్తంగా భరతనాట్యం చే "శ్రీ గణేశ శరణం", "పుష్పాంజలి", "తిల్లై కౌత్వం", "ముద్దుగారె యశోద", "అష్టలక్ష్మి", "శ్రీమన్నారాయణ", "అలైపాయుదే", "చిన్న కన్నన్", "అదివో అల్లదివో", "భాగ్యద లక్ష్మి", "తిల్లాన" అనే కీర్తనలకు నృత్యాభినయం అందించారు. అనంతరం కళాకారులకు, ముఖ్య అతిథికి అన్నమాచార్య భావనా వాహిని పక్షాన సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నంద కుమార్ గారు జ్ఞాపికను అందించారు. చివరిగా, శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి అంగనలీరే హారతులతో, పసందైన ప్రసాద నైవేద్యాలతో కార్యక్రమం దిగ్విజయంగా జరిగాయి.

# న్యాయదేవత "కళ్ల గంతలు' తొలగింపు.. చారిత్రాత్మక ఘట్టం

## : బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

బ్రిటీష్ కాలం నాటి దుస్తుల స్థానంలో చీరకట్టుతో కొత్తగా రూపుదిద్దుకున్న న్యాయదేవత సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల లైబ్రరీలో నూతన విగ్రహం ఏర్పాటు.బ్రిటీష్ కాలం నాటి పేర్లు,గుర్తుల సవరణల నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది.కోర్టులు,లీగల్ ఛాంబర్లు,సినిమాలలో కళ్లకు గంతలు కట్టి కనిపించే 'న్యాయ దేవత' విగ్రహం రూపు మారింది. కళ్ల గంతలను సుప్రీంకోర్ట్ తొలగించింది.అంతేకాదు న్యాయ దేవత ఒక చేతిలో ఉండే ఖడ్గం స్థానంలో రాజ్యాంగ ప్రతిని ఉంచింది. బ్రిటీష్ కాలం నాటి దుస్తుల స్థానంలో చీరకట్టుతో విగ్రహాన్ని రూపొందించారు. ఈ మేరకు కొత్త విగ్రహాన్ని సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల లైబ్రరీలో ఏర్పాటు చేశారు. భారతీయ న్యాయవ్యవస్థ చిహ్నానికి కొత్త రూపును తీసుకురావడమే లక్ష్యంగా ఈ కీలక మార్పులు జరిగాయి. తద్వారా 'చట్టం ఇకపై గుడ్డిది కాదు' అని సుప్రీంకోర్ట్ స్పష్టమైన సందేశం ఇచ్చినట్టు అయింది. ఈ మార్పులు తీసుకొచ్చేందుకు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ చొరవ చూపించారు. మార్పుల అవసరాన్ని ఆయన గుర్తుచేశారు.కాగా, మునుపటి న్యాయ దేవత విగ్రహం ఒక చేతిలో శిక్షకు చిహ్నంగా ఖడ్గం ఉండేది. దాని స్థానంలో అందరికీ సమానత్వాన్ని అందించే రాజ్యాంగాన్ని ఉంచారు. వలస వారసత్వాన్ని అధిగమించి ముందుకు వెళ్లాల్సిన తరుణం ఇదని సీజేఐ డీవై చంద్రచూడ్ భావించారని సుప్రీంకోర్ట్ వర్గాలు చెబుతున్నాయి.'చట్టం గుడ్డిది కాదు. అందరినీ సమానంగా చూస్తుంది" అని ఆయన అన్నారని సమాచారం. అందుకే న్యాయ దేవత కొత్త రూపంలో ఈ సూత్రం ప్రతిబింబించేలా చూసుకున్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ న్యాయదేవతనుండి వందమంది దోషులు తప్పించుకున్నా కానీ ఒక్క నిర్దోషికి శిక్ష పడకూడదు. నేటి సమాజంలో వందలమంది వేలాదిమంది మంచి లక్షణాలు గల అమాయకులు శిక్షలు అనుభవిస్తున్నారు. నేటి సమాజంలో తప్పు చేసి తప్పించుకొని తిరుగుతున్న చాలామంది ధనవంతులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని డబ్బు బలంతో అధికారం బలంతో తప్పుచేసి యదేచ్ఛగా తిరుగుతున్నారు. న్యాయం కోసం ప్రశ్నించే వాళ్ళని అణగదొక్కుతున్నారు దేశంలో ఉన్న అన్ని రంగాలలో అధికారం కోసం అన్యాయాలు చేస్తూనే ఉన్నారు. అమాయకులను బలి చేస్తూనే ఉన్నారు ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే రాజులు అన్నారు కానీ నేటికి ధనవంతులు దోపిడీదారులదే రాజ్యం నడుస్తుంది శ్రీకృష్ణ భగవానుడు చెప్పినటువంటి మాటలు భగవద్గీతలో ధర్మో రక్షిత రక్షిత ధర్మం అన్నారు ధర్మాన్ని మనల్ని కాపాడితే ఆ ధర్మాం మనల్ని కాపాడుతుంది అన్నారు. నేటి సమాజంలో అది ఎక్కడ కూడా కనబడట్లేదు ధర్మాన్ని బంధి చేస్తున్నారు అధర్మాన్ని నడిపిస్తున్న మరి నేటి సమాజంలో ప్రజలు సమాజం పట్ల అవగాహన తెచ్చుకుని ధర్మాన్ని న్యాయాన్ని కాపాడాలని కోరుతున్నాం అని అన్నారు.



# ఐద్వా రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

## ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర

నీలగిరి వార్త, హుజూర్ నగర్

అక్టోబర్ 21,22,23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర 4వ,మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల.వెంకటచంద్ర పిలుపునిచ్చారు.

శనివారం అమరవీరుల స్మారక భవనంలో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆమె ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు,అత్యాచారాలు,హత్యలు పెరిగాయని తీవ్రంగా విమర్శించారు. మహిళలపై అత్యాచారాలు చేసిన వారిని బిజెపి ప్రభుత్వం రక్షిస్తుందని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మతోన్మాదంతో మహిళలు తినే ఆహారం మీద,కట్టుకునే బట్టల మీద,ఆచార వ్యవహారాల మీద ఆంక్షలు




విధిస్తూ మహిళలను బానిసలుగా చూస్తున్నారని ఆమె అన్నారు.

కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారిక చట్టం చేయాలని డిమాండ్ చేశారు.పేద మహిళలందరికీ నెలకు 2,500 రూపాయలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిందని, అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్న ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు.సామాజిక పింఛన్లు 2,000 రూపాయల నుండి నాలుగు వేలకు పెంచాలన్నారు. వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న 12,000 రూపాయలు వెంటనే ఇవ్వాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పదివేల కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించి మహిళలకు ఉచిత విద్య, వైద్యం, రక్షణ కల్పించాలని అన్నారు.డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని ఋణం ఇవ్వాలని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాటానికి సిద్ధం కావాలని కోరారు.రాష్ట్ర మహాసభల సందర్భంగా అక్టోబర్ 21వ, తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో వేలాదిమంది మహిళలతో భారీ ప్రదర్శన, నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ బహిరంగ సభకు ఆల్ ఇండియా ఐద్వా జాతీయ నాయకురాలు మాజీ ఎంపీ బృందాకరత్ హాజరవుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ ఇందిరాల త్రివేణి,జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి,రమ,బుద్ధి ప్రియాంక,సూరపల్లి ఝాన్సీ, ఆతుకూరి నాగేంద్ర, ఆతుకూరి రాజ్యం,వెంకటమ్మ, లచ్చువమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆరబెట్టిన ధాన్యం మాత్రమే ఐకెపి కేంద్రాలకు తీసుకుని రావాలి

## తేమ 17% వుండాలి, తాలు లేకుండా ధాన్యం తీసుకుని రావాలి

## జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

రైతులు తమ ధాన్యం పొలం వద్ద గాని, ఇంటి వద్ద గాని ఆరబెట్టిన తరువాత మాత్రమే ఐకెపి కేంద్రాలకు తీసుకుని రావాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుసుమవారి గూడెం నందు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17% తేమ శాతం వుండాలని, తాలు లేకుండా నాణ్యత కలిగిన ధాన్యం తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. సన్న ధాన్యంకు క్వింటాల్ కు 500/- బోనస్ ను వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో చెల్లిస్తారని చెప్పారు. ధాన్యం తడవకుండా ఐకెపి కేంద్రాలలో టార్పాలిన్ పట్టాలు అందుబాటులో వుంచాలని, అలాగే ధాన్యం రవాణా జరిగే లారీల పైన కూడ టార్పాలిన్ పట్టాలు కప్పాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మెప్మా ఇంఛార్జ్ స్వేత, వార్డు కౌన్సిలర్ నెల్లుట్ల సోమలక్ష్మి, స్థానిక నాయకులు గన్నా లింగా రెడ్డి, జూలకంటి నాగేందర్ రెడ్డి, గోగుల రామకృష్ణ, జిన్న ప్రభాకర్, ఇరగదిండ్ల సైదులు, కుర్రి నాగయ్య, జిన్న కల్పన, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# నూతన అగ్రిమెంట్ కొరకు రైస్ మిల్ అసోసియేషన్ వారు ముందుకు రావాలి



## వివిధ కార్మిక సంఘాల నేతల డిమాండ్

నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య,బిఆర్ఎస్ కె వి నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్,సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను ఆద్వర్యంలో రైస్ మిల్ అసోసియేషన్ వారికి నోటీసు అందజేశారు.



ఈ సందర్భంగా వివిధ కార్మిక నేతలు మాట్లాడుతూమాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్స్, ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ అసోసియేషన్ మధ్య వేతనాల పెంపు కోరకు,అలవెన్సుల పెంపు కోరకు చర్చలు జరపాలని, నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడం వల్ల మిల్లు డ్రైవర్లపై పెను భారం పడుతుందని,ప్రస్తుత పరిస్థితుల బట్టి వేతనాలు,అలవెన్సులు పెంచాలని డిమాండ్ చేస్తూ మిల్లర్స్ అసోసియేషన్ వారికి నోటీస్ ఇవ్వడం జరిగింది.

ఈకార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా సహాయ కార్యదర్శి చింతకాయల రాము,ఐ ఎన్ టి యు సి అనుబంధ ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు సలిగంటి జానయ్య, బి ఆర్ ఎస్ కె వి అను బంధ ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్య క్షుడు చలువాది సైదులు,సి ఐ టి యు అనుబంధ ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు చింత కాయల పర్వతాలు,కార్యదర్శులు చోప్పర ఎర్రయ్య, మేకపో తుల వీరబాబు,ఇంటి తిరపతయ్య, లాలాయ్య,సోమగాని బాలకృష్ణ,రమేష్, నవీన్,యలమంచి పాల్గొన్నారు.

# "రైతులు పిఎసిఎస్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి"



## తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు

## కొక్కిరేణి సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య"

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:అక్టోబర్ 19

మండలపరిధిలోని గణపవరం,కొక్కిరేణి,ఆకుపాముల గ్రామాలలో పిఏసిఎస్, కేంద్రాలు ప్రారంభించడం జరి గింది, రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకో వడానికి దళారుల నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని మునగాల తహసీల్దార్, వలిగొండ ఆంజనేయులు, కొక్కిరేణి సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య, కోరారు, శనివారం మండల పరిధిలోని, గణపవరం, కొక్కిరేణి, ఆకుపాముల, గ్రామా లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మా ట్లాడారు, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించిన వెం టనే ప్రభుత్వ ఉత్తర్వు మేరకు వారి పత్రాలను నిర్వాహ కులకు అందిస్తే ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2300 సన్నధాన్యానికి ప్రభుత్వం ప్రకటించినట్లు మరో 500 రూపాయలు బోనస్ కలిపి క్వింటాకు రూ.2800 రైతులకు అందించిన జరుగు తుందని తెలిపారు నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలియజేశారు, ఈకార్యక్రమంలో కొక్కిరేణి సొసైటీ చైర్మన్ చంద్రయ్య, కొక్కిరేణిలిఫ్ట్ చైర్మన్ మెదరమెట్ల వెంకటేశ్వర రావు, తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, సొసైటీ సీఈవోలు, ఏల్పుల అంజయ్య, సుధాకర్, ఏ,ఈ,ఓ, ఈ,వో,ఏ, రైతులు హమాలీలు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ధరలైన తగ్గించండి లేదా కార్మికులకు వేతనాలైన పెంచండి

## సిఐటియు జిల్లాఅధ్యక్షులు యం. రాంబాబు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 19

మునగాల: నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపో తునందున కార్మికుల కొనుగోలు శక్తి పడిపోతున్నందున ప్రభు త్వాలు వేంటినె ధరలు నియంత్రించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో అమరవీరుల స్మారక భవనం నందు అనంతు మైసయ్య గౌడ్, అధ్యక్షతన జరిగిన సిఐటియు మండలకమిటీసమావేశంలో సిఐటియుజిల్లాఅధ్యక్షులుయం రాంబాబు మాట్లాడుతూ,గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని క్రింది స్థాయిలో వేధింపులు ఆపాలని దీర్ఘకాలికంగా గ్రామ పంచాయతీ కార్మికులు అనేక పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించనందున నవంబర్ 5, 6,తేదీలలో దీక్షలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మధ్యాహ్న భోజనకార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనో ఛార్జీలు పెంచాలని పెండింగ్ బిల్లులను ఇవ్వాలని గుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని ఇబ్బందులు పడలేక ఆందోళన చెందుతున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఎగుమతి దిగుమతులనూ రవాణా చేయటంలో హమాలీ ట్రాన్స్పోర్ట్ కార్మికులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారికి ఆర్థిక ఆరోగ్య భద్రత లేదని వారికి ప్రభుత్వము ఎన్నికలసమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనిఅన్నారు,భవననిర్మాణ కార్మికులసమస్యలు పరిష్కరించాలని కొత్త కార్డులకు అవకాశం కల్పించాలని పెండింగ్ లో ఉన్న క్లైమూలను లను పరిష్కరించాలని వెల్ఫేర్ బోర్డు ప్రవేట్ వ్యక్తులకు ఇచ్చే ఆలోచన విరమించుకోవాలనిఅన్నారు.ఆశ వర్కర్లకి పరితోషకాలు పెంచాలని ప్రమాద బీమాసౌకర్యం కల్పించాలని,డిమాండ్ చేశారు,

ఈసమావేశంలో సిఐటియు జిల్లా కమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ,డి నాగరాజు, ఎన్ శేఖర్, కె వీరబాబు, నాగార్జున, సత్యనారాయణ, కోటయ్య, రామకోటి, సిహెచ్ లింగయ్య,ఎస్ నాగరాజు, షేక్ నభి సాహెబ్,ఎం వెంకన్న,సుందరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పర్యటన

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:అక్టోబర్ 19



మునగాల: మండల పరిధిలోని బరాఖాత్ గూడెం ,గ్రామంలో వెంక టేశ్వరస్వామి దేవాలయం దగ్గర ఉదయం 10:30 ఐకెపి సెంటర్ ను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ప్రారంభించనున్నారు, ఈ మేరకు మండల అధ్యక్షుడు కొప్పుల జయపాల్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామశాఖల అధ్యక్షులు సానుభూతిపరులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సద్దుల బతుకమ్మ పోటీలలో పాల్గొన్న మహిళలకు బహుమతుల పంపిణీ

## మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి

మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 19

మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దులబతకమ్మ ఉత్సవాలసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ శుక్రవారం రాత్రి బహుమతులుఅందజేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోప్పుల జయపాల్ రెడ్డి, హాజరై వారుమాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కలకోవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించడం, అభినందనీయమన్నారు,ఈ కార్యక్రమంలో కలకోవ కాంగ్రెస్ పార్టీగ్రామశాఖఅధ్యక్షులు పనస శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, సామాజిక కార్యకర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం సైదులు, మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పాతకోట్ల బాలయ్య, గ్రామకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పనస సింహాద్రి, పనస అంజయ్య, పనస సైదులు, మునగలేటి వీరబాబు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గుండు భద్రమ్మ, పనస లక్ష్మిశంకర్, పాతకోట్ల లక్ష్మి,అమర గాని సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకై జిల్లాలోని పాఠశాలల విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్స్

### జిల్లా ఎస్పీ వెల్లడి












కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :

పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై అవగాహన పాఠశాల స్థాయి, విద్యార్థి దశ నుండే రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై అవగాహన కల్పించుకోవాలని పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ కు అవగాహన మరియు క్విజ్ పోటీని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ , విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవడంతో పాటు, తోటీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కుటుంబీకులకు, ఇరుగుపొరుగు వారికి తెలియపరుస్తూ అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా ఎస్పీ సింధు శర్మ, ఐ. పి. యస్ మాట్లాడుతూ 61 ప్రభుత్వ పాఠశాలలోని విధ్యార్థులలను 122 మందిని సెలెక్ట్ చేసి రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ గా నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతీ ఒక్కరికీ డ్రైవింగ్ రూల్స్ తెలియడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించడం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రత విషయములో అవగాహన కల్పించవచ్చు అన్నారు. జిల్లాలో 520 గ్రామాలుండగా గత సంవత్సరం సుమారు 500 లకు పైగా ప్రమాదాలు జరిగాయని, ప్రతీ రోజూ ప్రతీ ఒక గ్రామంలో ప్రమాదం జరిగినట్లు అవగతం అవుతున్నదని అన్నారు. జిల్లాలో రెండు జాతీయ రహదారులున్నాయని, ప్రతీ వాహన చొదకుడు అప్రమత్తంగా వాహనాలను నడిపించాలన్నారు. ప్రమాదాలు చేసినవారికి కొత్త చట్టం ప్రకారం 10సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమం బాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ మరియు ఎస్పీ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, డిఎస్పీ నాగేశ్వర్ రావు, టౌన్ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి ఎస్ హెచ్ ఓ రాజు, పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాట మాడితే కఠిన చర్యలు

- ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి
- హెూటల్స్, పసుపు తయారీ కేంద్రాలు, స్వీట్ హెూమ్ లపై ఫుడ్ సేఫ్టీ ప్రత్యేక బృందం దాడులు.
- లహరి, వంశి ఇంటర్నేషనల్ హెూటల్స్, ఢిల్లీ వాలా స్వీట్ హెూమ్ కు నోటీసులు జారీ..
- నిజామాబాద్ రెస్టారెంట్లు, హెూటల్స్ పరిస్థితి మరీ దారుణం.
- నిల్వ ఉంచిన మాంసము ఉత్పత్తులు..
- హానికరమైన రంగులు
- కాసుల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమా డుతున్న వైనం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :

ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి ,పి.స్వాతి కూడిన బృందం నిజామాబాద్ నగరం లోని హెూటల్లు రెస్టారెంట్లు స్వీట్ హెూమ్ లో, పసుపు తయారీ కేంద్రాలపై అకస్మికంగా దాడులు చేపట్టారు.

**లహరి ఇంటర్నేషనల్ హెూటల్కు నోటీసులు**

కుళ్ళిన మాంసపు ఉత్పత్తులు...మసాలా మిర్చి పేస్ట్లను ఫంగస్, బూజు పట్టిన కూరగాయలు లభ్యం. నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్డు వద్ద గల లహరి ఇంటర్నేషనల్ రెస్టారెంట్లో ఫుడ్ సేఫ్టీ ప్రత్యేక బృందం దాడులు చేశారు. రిఫ్రిజిరేటర్లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడము, ఫుడ్ గ్రేడ్ లేని ప్లాస్టిక్ కవర్లలో భారీగా 122.5 కిలోల, రూ.30 వేల విలువ కలిగిన కుళ్ళిన మాంసపు ఉత్పత్తులను నిల్వ చేయడంపై అధికారులు మండిపడ్డారు. అంతేకాకుండా హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్, రూ.24,200, విలువ గలిగిన మసాలా మిర్చి పేస్ట్ లను ఫంగస్ బూజు పట్టిన కూరగాయలను గుర్తించడంతో హెూటల్ యాజమాన్యం పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలవకూడదని మాంసపు ఉత్పత్తుల ను ధ్వంసం చేసి నోటీసులు జారీ చేసారు.

**వంశి ఇంటర్నేషనల్కు నోటీసులు జారీ..**

హాని కరమైన రంగులతో కూడిన మాంసపు ఉత్పత్తుల లభ్యం. వంశీ ఇంటర్నేషనల్ హెూటల్ లో ఫుడ్ సేఫ్టీ ప్రత్యేక బృందం దాడులు చేశారు. రూ.24 వేల విలువగల ఫ్రిడ్జ్ రిఫ్రిజిరేటర్లు నిల్వ ఉంచిన హాని కరమైన రంగులతో కూడిన మాంసపు ఉత్పత్తులు ఉడక బెట్టిన మిర్చి పేస్ట్ కాలం చెల్లిన మసాలా పొడులు ధ్వంసం చేశారు. ఆహార పదార్థాలు తయారు, నిల్వహాచేసే కిచెన్ సరైనటువంటి వెలుతురు లేకుండా పూర్తిగాహాఅపరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేస్తూ వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న హెూటల్ యాజమాన్యంపై తీవ్ర స్థాయిలో మండిపడి పలు ఎఫ్ఎస్ఎస్ఏ కి సంబంధించిన నోటీసులు జారీ చేశారు. పలు అనుమానాస్పద శాంపుల్స్ ని సేకరించారు.

**మిర్చి కాంపౌండ్లో మసాలా పసుపు తయారీ కేంద్రాలపై దాడులు...**

మిర్చి కాంపౌండ్ లోని పలు మసాలా కారం పసుపుహాతయారీ కేంద్రాలపై దాడులు చేశారు. అనుమానాస్పద శాంపులను సేకరించి ల్యాబ్ కు తరలించారు. ఇంప్రూవ్మెంట్ నోటీసెస్, పలుహాఫుడ్ సేఫ్టీ నోటీసులను జారీ చేశారు. హా

**ఢిల్లీ వాలా స్వీట్ హెూమ్కు నోటీసులు..**

ఢిల్లీ వాలా స్వీట్ హౌస్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను అపరిశుభ్ర వాతావరణం చూసి అధి కారులు విస్తుపోయారు. స్వీట్ హౌస్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు నోటీసులు జారీ చేసారు. అనుమానిత సేకరించి ల్యాబ్కి తరలించారు. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు ఆహారం అమ్మేవారు ఎంతటి వారైనా సురక్షితమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించారు. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఎమ్మార్పీఎస్ నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



ఈ నెల 28వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగబోయే మహా సభలకు ఎం ఆర్ పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరువుతున్నరనీ, ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇన్చార్జి అయినటువంటి మైలారం బాలు ఆధ్వర్యంలో శనివారం కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగబోయే మహా సభలకు ఎం ఆర్ పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్నారని అన్నారు. మాదిగలకు సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న మోసం మాదిగ లకు ఉద్యోగాలు రాకుండా మాల లకు బయపడి మాదిగ లను మోసం చేస్తున్న సీఎం పై తాడో పేడో తేల్చుకోవడానికి ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధ మహాసభలను పెద్ద మొత్తంలో విజయవంతం చేయాలని నిర్దేశించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు సత్తి గారి లక్ష్మి, బట్ట వెంకట్ రాములు, పద్మారావు, కోతోల్లా యాదగిరి, బట్ట రమేష్, పురుషోత్తం, కొంగల భూమేష్, లావణ్య, ప్రభాకర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### స్థానిక శాసనసభ్యులు మదన్ మోహన్





ఎల్లారెడ్డి నియోజకవర్గం: నీలగిరి వార్త:

పీఏసీఎస్ ఆధ్వర్యంలో నాగిరెడ్డి పేట్ మండలంలోని మల్తూమ్మద సొసైటీ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రామ్ రెడ్డితో కలిసి ప్రారంభిం చారు. 1 సెంటర్ నాగిరెడ్డిపేట్ 2 సెంటర్ గోపాల్ పెట్ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధరలు పోందాలని రైతులకు సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు లేకుండా రైతులకు మోసం జరగకుండా తూకం వేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో ప్యాడి క్లీనింగ్ మిషన్లు కొనుగోలు చేసి రైతులకు ఆసరాగా నిలుస్తామన్నారు. కొనుగోలు కేంద్రాలలో లలో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే సహించేది లేదు అని ఎమ్మెల్యేమదన్ మోహన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రైతులు సంతోషంగా ఉంటే గ్రామాలు, రాష్ట్రాలు, మన దేశం సుభిక్షంగా ఉం టుంది అని అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టిన వారిపైనా చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి, మాల్తూమ్మెద సొసైటీ చైర్మన్, దుందిగల నర్సింలు వైస్ చైర్మన్ కృష్ణవేణి రాజిరెడ్డిఎల్లారెడ్డి ఎఎంసి డైరెక్టర్లు తెలుగు నాగేశ్వర్ ఎండి ఆరిఫ్ నాగిరెడ్డి పెట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శ్రీధర్ గౌడ్ నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మరియు శ్రీనివాస్ రెడ్డి, విట్టల్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, ఎండి షాయద్ బాషా నరసింహారెడ్డి, హిమం బెస్త సాయిలు మరియు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాగిరెడ్డిపేట్ విలేజ్ ప్రెసిడెంట్ సాయ గౌడ్ మన్నే వెంకట్ శ్రీనివాస్ గౌడ్ మేకల నరసింహులు కుమ్మరి విట్టల్ మేకల గోపాల్ గోన్ల నరసింహులు రైతులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు, గ్రామా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడే మెగా రక్తదాన శిబిరం...

### రక్త దాతలు చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలి..





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం రోజున ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని చిన్నారులకు రక్తం దొరకక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని వారి ప్రాణాలను కాపాడాలని మంచి ఉద్దేశంతో ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ మరియు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి లు రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించడానికి రావడం జరుగుతుందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు ఒక రక్తదాత చేసే రక్తంతో ఒక చిన్నారి ప్రాణాలను 15 రోజుల పాటు కాపాడవచ్చునని రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు రక్తదానం చేయాలనుకునేవారు మరిన్ని వివరాల కోసం 9492874006 నంబర్ కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్ ఉపాధ్యక్షులు జమీల్ హైమద్ డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్ రమణ లు పాల్గొనడం జరిగింది.

# ప్రతీ రోజు కళాశాలకు హాజరై విద్యాబుద్దులు నేర్చుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:





ప్రతీ రోజు కళాశాలకు హాజరై విద్యాబుద్దులు నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం రాష్ట్రంలో చివరి స్థానంలో ఉందని అన్నారు. విద్యార్థులు ప్రతీ రోజు కళాశాలకు రావాలని, అటెండెన్స్ ప్రతీ రోజూ ఉండాలని, లెక్చరర్స్ చెప్పిన పాఠాల్ని ఏ రోజు కారోజు అర్థం చేసుకోవాలని, ఏదైనా సమస్యలు ఉంటే కళాశాల ప్రిన్సిపాల్ కు తెలియజేయాలని అన్నారు. తమ పిల్లలు రోజు కళాశాలకు వెళ్తున్నారా లేదా తెలుసుకోవాలని, విద్యార్థులు హాజరుణదీ లేనిది పెరెంట్స్ కు తెలపాలని, అందుకు ప్రతీ విద్యార్థి పెరెంట్స్ సెల్ ఫోన్ కళాశాలలో నమోదు చేయాలని, ఏ విద్యార్థి అయితే కళాశాలకు అబ్సెంట్ అయితే అట్టి విషయాన్ని సంబంధిత పెరెంట్స్ కు తెలపాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఆర్టీసి బస్సులు కళాశాల వద్ద ఆపడానికి, వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కోసం సమయానుకూలంగా బస్సులను నడిపే విధంగా ఆర్టీసీ అధికారులతో మాట్లాడతానని కలెక్టర్ తెలిపారు. కళాశాలల్లో మంచినీటి సమస్యను పరిశీలిస్తామని తెలిపారు. అంతకు ముందు కళాశాల ప్రిన్సిపాల్ జి. శంకర్ మాట్లాడుతూ, కళాశాలలో 299 మంది విద్యార్థులు చదువుతున్నారని, ప్రతీ రోజూ 100 నుండి 150 మంది పిల్లలు మాత్రమే హాజరవుతున్నారని, లెక్చరర్స్ చెప్పే లెసన్స్ కు తప్పని సరిగా హాజరు అయి, ఉత్తీర్ణత శాతం పెంచాలని అన్నారు. ప్రతీ నెల పెరెంట్స్ సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. పిల్లలు రెగ్యులర్ గా కళాశాలకు వచ్చినప్పటికీ మధ్యాహ్నం భోజన సమయంలో ఇంటికి వెళ్తున్నారని, టిఫిన్ డబ్బా తెచ్చుకోలేదు అని విద్యార్థులు చెప్పడం జరుగుతుందని తెలిపారు. ఇకముందు పిల్లలకు సమయానికి భోజనం ఏర్పాటు చేసి ప్రతీ రోజు కళాశాలకు హాజరయ్యే విధంగా పెరెంట్స్ సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సలాం, తహసీల్దార్ సంజయ్ రావు, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి జ్యోతి, పెరెంట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.